ముమ్మరంగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

- పట్టణంలో ఎమ్మెల్యే ప్రచారం
- గ్రామాల్లో ఊపందుకున్న ప్రచారాలు

నాగర్‌కర్నూల్‌లో ముస్లిం సోదరులతో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే మర్రి

నాగర్‌కర్నూల్, నవంబర్ 24 : పట్టణంలోని మసీద్‌ల వద్ద ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ప్రచారం చేశారు. శుక్రవారం కావడంతో నమాజ్‌కోసం ముస్లింలు పెద్ద సంఖ్యలో మసీద్ వద్దకు రావడంతో వారిని నేరుగా కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. ఒక్కొక్కరిని కలుస్తూ ఆలింగనం చేసుకుంటూ ప్రచారం చేశారు. ముచ్చటగా మూడోసారి గెలిపించాలని, నాగర్‌కర్నూల్ పట్టణాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉందని, అందుకు మీకు మద్దతు తెలిపి గెలిపించినట్లయితే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనుభవం లేని నాయకుడిని ఎన్నుకుంటే కష్టాలపాలవుతారన్నారు. విలువైన ఓటును కారుగుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట కౌన్సిలర్ ఇసాక్, ఖాజాఖాన్ ఉన్నారు.

ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

తాడూరు, నవంబర్ 24 : మండలంలోని ఆయా గ్రామాల్లో గత పది రోజుల నుంచి ముమ్మరంగా బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి నియోజకవర్గంలో చేసిన పలు అభివృద్ధి పనులను ప్రజలకు తెలియ జేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం మండలంలోని ఇంద్రకల్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సర్పంచ్ రమణ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మర్రి చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోరన్నారు. ప్రజల్లో ఉంటే వారికే పట్టం కట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యార రమేశ్, ఎంపీపీ శ్రీదేవి, వైస్ ఎంపీపీ శివలీల, విండో చైర్మన్ సమ్మద్‌పాషా, ఎంపీటీసీ సభితతో పాటు బీఆర్ఎస్ నాయకులు రాజు గౌడ్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

తాడూరులో ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

కోడుపర్తిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, నవంబర్ 24: మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేయాలని, మరోసారి సీ.ఎం కేసీఆర్‌ను, నాగర్‌కర్నూల్‌లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. గతపదేళ్ళుగా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి వివిధ కార్యక్రమాల గురించి తెలియజేస్తూ మర్రిని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ బాలల సైన్స్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

నాగర్‌కర్నూల్ టౌన్, నవంబర్ 24 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలల సైన్స్ జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో 72 పాఠశాలల విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు రిపోర్టును ప్రదర్శించారు. ఈ సందర్భంగా డీఈవో గోవిందరాజులు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యతన్నారు. పర్యావరణ సమతుల్యం లోపించడంవల్ల ఎన్నో అనర్థాలకు దారి తీస్తుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మొత్తం నాలుగు ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపిక చేశామన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రశంసాపత్రాలతో సన్మానించారు. అనంతరం విద్యార్థులు తమ తమ ప్రాజెక్టులను వివరించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, సెక్టోరల్ అధికారి షర్ఫొద్దీన్, అకాడమిక్ కో ఆర్డినేటర్ సురేష్‌బాబు, జడ్జీలుగా నాగరాజు, శిరీష, రాములు, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

తెలకపల్లి, నవంబర్ 24 : జాతీయ బాలల సైన్స్ పోటీల్లో రాష్ట్రస్థాయికి మండలానికి చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లాలో శుక్రవారం నిర్వహించిన జాతీయ బాలల సైన్స్ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దపల్లి నుంచి 9వ తరగతి విద్యార్థులు అంజలి, శ్రీవాణి చక్కని ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమస్థానం పొంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయుడు శ్రీనివాసులును జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి తదితరులు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

బిజినేపల్లి, నవంబర్ 24 : ప్రమాదవశాత్తు ఆటోబోల్తా పడిన ఘటన మండలంలోని వెలుగొండ గేటు సమీపంలో శుక్రవారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గుడ్లనర్వ గ్రామానికి చెందిన చంద్రకళ, బాలాపీర్ దంపతుల కుమార్తె జ్యోతిని వనపర్తి జిల్లా ఘనపురం గ్రామానికి చెందిన నాగరాజుతో నిశ్చితార్థం చేశారు. కాగా పెళ్లి కూతురు సంబంధించిన బట్టలు, ఇతర సామగ్రితోపాటు మరో 15 మంది వధువు బంధువులు వాహనంలో వెళ్తుండగా వెలుగొండ శివారులో అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం ఇచ్చి జిల్లా దవాఖానకు చికిత్సకు తరలించారు.

ఆర్థికసాయం అందజేత

తిమ్మాజిపేట, నవంబర్ 24: మండలంలోని చేగుంట గ్రామంలో ప్రముఖ వ్యాపారవేత్త సురేందర్‌రెడ్డి ఎంఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా గ్రామానికి చెందిన శ్రీలక్ష్మి అనే యువతి వివాహానికి 10 వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

సమస్యాత్మక కేంద్రాల్లో పరిశీలకుల పాత్ర కీలకం

- నియోజకవర్గాల పరిశీలకులు సతీశ్‌కుమార్, మిథిలేష్‌మిశ్రా

సమావేశంలో మాట్లాడుతున్న సతీశ్‌కుమార్, మిథిలేష్‌మిశ్రా

నాగర్‌కర్నూల్, నవంబర్ 24 : జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాల్లో ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా నిర్వహించడంలో మైక్రోఅబ్జర్వర్ల పాత్ర ఎంతో కీలకమని, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల కేంద్రఎన్నికల సాధారణ పరిశీలకులు సతీశ్‌కుమార్, మిథిలేష్‌మిశ్రాలు అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం మైక్రో అబ్జర్వర్లకు ఓటింగ్ పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మితిలీష్ మిశ్రా మాట్లాడుతూ స్వేచ్ఛగా, సజావుగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడంతో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. పోలింగ్ రోజు కేంద్రాల్లో ప్రతిఅంశాన్ని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయాలన్నారు. మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రతిదశలో నిర్ణయాత్మకంగా ఉంటుందన్నారు. జిల్లాలోని 210 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లను ఎన్నికల సంఘం నియమించిందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ రోజున ఉదయం 5.30కి మాక్ పోలింగ్ నిర్వహణ, అలాగే మాక్ పోలింగ్ 50 ఓట్లు వేశారా లేదా పరిశీలన చేయాలని సూచించారు. 29వ తేదీ రోజునే మీకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ముందుగా పోలింగ్ కేంద్రాల మౌలిక వసతులను పరిశీలన చేయాలని సూచించారు. 30వ తేదీ పోలింగ్ రోజున ఉదయం 5:30 గంటలకు మాక్ పోలింగ్ ప్రక్రియ నుంచి పూర్తి సాయి పోలింగ్ పూర్తయ్యేవరకు సూక్ష్మస్థాయిలో పరిశీలన చేసిన అంశాలను అనెక్సర్ 28లో నమోదు చేసి అదేరోజు రాత్రి రిసీవింగ్ సెంటర్‌లో నేరుగా జనరల్ అబ్జర్వర్లకు అందజేయాలని సూచించారు. మాక్ పోలింగ్ ప్రారంభమయ్యేప్పటి నుంచి పోలింగ్ ప్రారంభం అయినప్పటి నుంచి ఈవీఎంలను తరలించేవరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మైక్రో అబ్జర్వర్ల విధులు, బాధ్యతలను ఆయన అవగాహన కల్పించారు. కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల మరో సాధారణ పరిశీలకులు సతీష్‌కుమార్ మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్ల పోలింగ్ రోజున పోలింగ్ బూత్‌లో జరిగే పోలింగ్ ప్రక్రియను పరిశీలన చేయడానికి నియమిస్తున్నామన్నారు. పీవో డైరీలో అన్ని సంఘటనలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా పరిశీలన చేయాలన్నారు.సమావేశంలో నోడల్ అధికారి నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సంతోషిమాత విగ్రహ ప్రతిష్ఠ

నాగర్‌కర్నూల్ టౌన్, నవంబర్ 24 : జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీలో అభయాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం రోజు ఉదయం సంతోషిమాత విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు మాత విగ్రహాన్ని శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్ఛరణలతో నిర్వహించినట్లు సురేష్‌వర్మ తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి దయ ఉంటే అన్ని ఐశ్వర్యాలు కల్గుతాయన్నారు.కార్యక్రమంలో వేణుగోపాల్‌రావు, సుజాతమ్మ, ప్రభాకర్, భాగ్యమ్మ, శ్రీనివాసులు, శ్రీదేవి, శివకుమార్, అరుణ, కొండల్ రెడ్డి, స్వప్న దంపతులు పాల్గొన్నారు.

సంతోషిమాత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

PLOT FOR SALE

★EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314453

KIDNY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794